



నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 21 జూన్ 2025 పేజీలు 9


# ఏడుమంది ఎగ్గొట్టారు...!

- ఫంక్షన్ పేరిట సామూహిక సెలవు
- కేశంపేట కేజీబీవీలో పంతులమ్మల వింత పోకడ
- కొరవడిన అదికారుల పర్యవేక్షణా లోపం
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 20) : పేదరికం కారణంగా బాలికలు చదువుకు దూరమవకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏర్పాటుచేసిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పంతులమ్మల ఇష్టా రాజ్యం కొనసాగుతుంది. విద్యార్థినిలకు బాధ్యతగా బోదన చేయాల్సిన పంతులమ్మలు ఫంక్షన్‌ల పేరిట డుమ్మాలు కొడుతున్నారు. ఇందులో బాగంగానే ఓ కేజిబివి స్పెషల్ ఆఫీసర్‌కు సంబందించిన ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు ఏకంగా ఏడు మంది పంతులమ్మలు ఓకే సారి సెలవు పెట్టడం విడ్డూరం. విద్యార్థినులకు చె ప్పాల్సిన పాఠాల కన్నా స్పెషల్ ఆఫీసర్ ఇంట్లో విందే ముఖ్యమని అనుకు న్నారో..? ఏమో కాబోలు దర్జాగా సెలవు పత్రం ఇంచార్జిగా పనిచేస్తున్న సిబ్బందికి ఇచ్చి వెల్లిపోయారు. కేశంపేట కేజిబివిలో శుక్రవారం దర్శనమిచ్చిన వాస్తవ సంఘటన పంతులమ్మల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుందని చెప్పవచ్చు. మిగతా 2లో



కేశంపేట మండలం పాటిగడ్డలో ఉన్న కేబిబివి విద్యాలయం, జూనియర్ కళాశాల

## సంక్షేమ పథకాలను మీ గడప దగ్గరకు

# తీసుకువచ్చే బాధ్యత నాదే ...

- శాసనసభపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ
- ఇందిరమ్మ ఇల్లా మంజూరు పత్రాలు పంపిణీ
- లబ్దిధారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన స్పీకర్



మోమిన్‌పేట్,మేజర్‌న్యూస్(జూన్20)ః సంక్షేమ పథకాలను మీ గడప దగ్గర తీసుకువచ్చే బాధ్యత నాదని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలో ని ఏజేఆర్ ఫంక్షన్ హాల్‌లో మండలానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఇందులో భాగంగా మండలానికి చెందిన 312 మంది కీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, 27 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. మిగతా 2లో

# రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

- రైతు భరోసాలతో అన్నదాతకు అదేరువు కల్పించిన ప్రభుత్వం : కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 20)ః వ్యవ సాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభు త్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన వికారాబాద్ జిల్లాలోని అందరు రైతులకు ఎంతో ప్రయో జనం చేకూరు స్తోందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మిగతా 2లో

## శంషాబాద్ మున్సిపల్ ఆఫీస్‌ని

# పరిశీలించిన సిఎస్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 20) : శంషాబాద్ మున్సిపాల్ కార్యాలయాన్ని తెలంగాణ సిఎస్ రామకృష్ణారావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వందరోజుల ప్రణాళికను అడిగి జరిగే సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో


# ఆక్రమణలపై చెరగని గట్టి నిర్ణయం

జిల్లాలో ప్రభుత్వ భూములను రక్షించండి : కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్, 20): జిల్లాలో ప్రభుత్వ భూములపై జరుగుతున్న ఆక్రమణలను నిరోధించేందుకు తహసీల్దార్లు తగిన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ వీసీ సమావేశ హాలులో రెవెన్యూ భూసమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

# ఏడుమంది ఎగ్గొట్టారు...!


Keshampet
KGBV Keshampet Staff
3) E సుమతి

ఏడుమంది టీచర్లు సెలవు కావాలని ఇచ్చిన పత్రము

**మొదటిపేజీ తరువాయి...** ప్రభుత్వం వెనకబడిన తరగతుల, షెడ్యూలు కులాల, షెడ్యూలు తెగల, మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన బాలికలు విద్యకు దూరం కాకూడదనే గొప్ప లక్ష్యంతో కేజిబివిలను స్థాపించింది. ఆరవ తరగతి నుండి ప్రారంబమై ద్వితియ సంవత్సరం వరకు విద్యార్థినులకు హాస్టల్ వసతితో పాటు పూర్తి విద్యాబోదన చేసేందుకు ప్రత్యేక వ్యవస్థనే ఏర్పాటు చేసింది. ప్రత్యేకంగా భవనాలు, బోదనా సిబ్బంది వంటివి ఏర్పాటుచేసి కేజిబివిలకు ప్రాధాన్యతను ఇస్తుంటే కొంతమంది కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేశంపేట మండల పరిధిలోని పాటిగడ్డ గ్రామంలో గల కే జిబివి విద్యాలయం, జూనియర్ కళాశాలలో ఫంక్షన్ పేరిట ఒకేసారి ఏడు మంది పంతులమ్మలు సెలవు పెట్టి వెల్లారు. సదరు కేజిబివి స్పెషల్ ఆఫీసర్ కు సంబందించిన ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు వెలుతున్నామని ఇంచార్జికి సగంరోజు సెలవు పత్రం అందించి సిబ్బందితో కలిసి వెల్లిపోయారు. అయితే సుమారు 300 మందికి పైగా విద్యార్థినులు ఉన్న కేజిబివిలో ఆరవతరగతి నుండి పదవ తరగతి వరకు హైస్కూల్ విద్యతో పాటుగా ఇంటర్ విద్యను అందిచాల్సి ఉంటుంది. శుక్రవారం ఏడు మంది పంతులమ్మలు సెలవు పత్రం ఇచ్చి వెల్లడంతో అకౌంటెంట్ వీరమణి, టీచర్లు సువర్ణ, సుశీల ఇద్దరే అన్ని తరగతుల విద్యార్థినులకు విద్యాబోదన చేయడం దర్శనమిచ్చింది. ఇద్దరు టీచర్లు 300 మంది పలు తరగతుల విద్యార్థినులకు పాఠాలు చెప్పడం అంటే ఎంత గొప్పగా ఉంటుందో మనకు ఇట్టే అర్దం అవుతుంది. ఫంక్షన్ పేరిట విధులకు సామూహికంగా డుమ్మా కొట్టిన పంతులమ్మలకు సెలవు మంజూరు చేశారా లేదా ? వారికి సెలవు ఇచ్చిందెవరు అనే అంశాలు ప్రశ్నార్దకంగా మారాయి.

అధికారుల పర్యవేక్షణ లోపం.....

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల పట్ల ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణ లోపం కారణంగా సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లడవుతున్నాయి. పాటిగ డ్డ గ్రామంలోని కేజిబివిలో ఒకేరోజు ఏడుమంది విధులకు డుమ్మాకొట్టి వెలితే అక్కడ చదువుకుంటున్న అమాయక విద్యార్థినుల చదువు పరిస్థితి ఏంటని ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పేద విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన కేజిబివిలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పడకుండా చూడాల్సిన బాద్యత అధికారులపై ఉందని మండల ప్రజలు గుర్తు చేస్తున్నారు. విద్యార్థినులకు పాఠాలు చెప్పే పనికి ఎగనామం పెట్టి ఫంక్షన్ లకు హాజరైన పంతులమ్మలపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి మరి.

### శంషాబాద్ మున్సిపల్ ఆఫీస్‌ని

# పరిశీలించిన సిఎస్



**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తో పాటు అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి మున్సిపాలిటీ కమిషనర్ సుమన్ రావు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.తెలంగాణ సిఎస్ కె రామకృష్ణారావు మాట్లాడుతూ... హైదరాబాద్ లో ఉన్న మున్సిపల్ కార్యాలయాలను పర్యవేక్షించడం జరుగుతుంది అందులో భాగంగా ఈ శంషాబాద్ మున్సిపల్ ఆఫీస్ పర్యవేక్షణ చేసి మున్సిపల్ కార్యాలయం ముందు మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్ అధికారులతో సమావేశం లో పాల్గొని వందరోజుల ప్రణాళిక ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శానిటేషన్, డ్రైనేజ్ రోడ్డు వ్యవస్థలలో సమస్యలు ఉంటే తెలుసుకొని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని నీటి సమస్యలు డ్రైనేజ్ వ్యవస్థలను ఎప్పటికప్పుడు పునరుద్దరిస్తూ ప్రభుత్వానికి నివేదికను పంపాలని ఆదేశించారు.

### సంక్షేమ పథకాలను మీ గడప దగ్గరకు

# తీసుకువచ్చే బాధ్యత నాదే ...



**మొదటిపేజీ తరువాయి...** దేశంలో పేదల కోసం కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే లక్ష్యంతో నాటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంది దేశ ప్రజలకు ఎంతో సేవ చేశారని సభాపతి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం కూడా అదే ఆశయంతో పనిచేస్తుందని ఆయన తెలిపారు.అందుకే రాష్ట్రంలోని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని,మంజూరైన వాళ్ళు వెంటనే పనులను మొదలు పెట్టి పూర్తి చేసుకోవాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మొత్తం నాలుగు విడతల్లో లబ్దిదారుల బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్దిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్దిదారుల ఖాతాలో వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ ఏడాది నాలుగు లక్షల యాబై వేల ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్లో 22 వేల 500 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. స్పీకర్ హోదాలో ఉండడంతో వికారాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 7000 ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని , మన నియోజకవర్గంలో కూడా స్వంత ఇల్లు లేని పేదలందరికి ఏడాదికి కొంతమందికి చొప్పున అందరికి ఇళ్ళను మంజూరు చేయిస్తామని ఆయన తెలిపారు. ఓట్లు వేసిన, వేయనోళ్ళు అనే బేధం లేకుండా రాజకీయాలకు అతీతంగా పేదలకు అందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగుంటే అందరికి ఒకేసారి ఇచ్చేవాళ్ళం. కానీ గత ప్రభుత్వం చేసిన 8 లక్షల 20 వేల కోట్ల అప్పులకు మిత్తీలు, అసలు వాయిదాలు కట్టడానికే రాష్ట్ర బడ్జెట్లో సగం పోతుందని ప్రజలు అర్ధం చేసుకోవాలని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశాలతో పాటుగా ఇవ్వని హామీలను కూడా చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.పేదలు తృప్తిగా కడుపు నిండా అన్నం తినాలనే మంచి ఆశయంతో దేశంలోనే మొదటి సారిగా మన తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషర్ షాపుల ద్వారా అందిస్తున్నట్లు సభాపతి తెలిపారు. రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలలో సన్న బియ్యంతో అన్నం తింటున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి కోసం అధికంగా నిధులను కేటాయిస్తుందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన గత 18 నెలల లోనే వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు ఖర్చు చేసిందని ఆయన తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే 25 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు అందరు ఆర్ టి సి బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని ఆయన తెలిపారు.200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకునే వారు రాష్ట్రంలో యాబై లక్షల పేదల కుటుంబాలకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచితంగా కరంటు సరఫరా అవుతున్నదని ఆయన తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని,500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్నామని ఆయన తెలిపారు.ప్రభుత్వం ఏర్పడి ఒక్క ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారువానాకాలం పంటల సాగుకు రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. నిన్నటి వరకు ఐదు ఎకరాల వరకు రైతులకు అందాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విదంగా తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతులకు అందుతాయని ఆయన తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కావలసిన నిధులను మంజూరు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.జిల్లాలో పెద్ద ఎత్తున ఉన్న భూములలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని, పరిశ్రమల ఏర్పాటుతో 25 వేల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు అందుతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.అనంతగిరిని పర్యాటకంగా వెయ్యి కోట్లతో అభివృద్ధి పరచి ఈ ప్రాజెక్టుతో యువతకు కూడా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనునట్లు ఆయన పేర్కొన్నారు.ధరణి వల్ల రైతుల బాధలను గ్రహించిన ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి శాశ్వతంగా భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.చెరువులను పటిష్ట పరిచేందుకు సర్వేలను నిర్వహించి మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సదానందం, ఎంపిడిఓ విజయ లక్ష్మి, తహసిల్దార్ రవీందర్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ , నరోత్తం రెడ్డి,విఠల్,మల్లేశం,మండల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై చెరగని గట్టి నిర్ణయం



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ భూములు ప్రజాస్వామ్య ఆస్తులు. వాటిని ఆక్రమణల నుంచి కాపాడే బాధ్యత ప్రతి అధికారిపై ఉంది," అని పేర్కొన్నారు. మండలాల వారీగా భూ సమస్యలు, కోర్టుల్లో ఉన్న కేసుల స్థితిగతులపై తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఒక్కో కేసును వ్యక్తిగతంగా పరిశీలించి, వివరాలతో నివేదికలు సమర్పించాల్సిందిగా సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన న్యాయ, పరిపాలనా సూచనలను కలెక్టర్ అధికారులకు అందించారు.ఈ సమీక్షలో లా ఆఫీసర్ చంద్రావతి, మల్కాజిగిరి ఆర్డీఓ శ్యామ్ ప్రకాష్, వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.


# రైతుల ఖాతాలలో వానాకాలం

# పంట పెట్టుబడి నిధులు జమ

**మొదటిపేజీ తరువాయి...** వానా కాలం - 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 3,18,462మంది రైతులకు గాను రూ. 384.4 కోట్ల నిధులు రావాల్సి ఉండగా ఈ రోజు వరకు 2,48,031 మంది రైతులకు రూ. 264 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా శుక్రవారం సాయంత్రం వరకు జిల్లాలోని రైతుల ఖాతాలలో రూ. 264.కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. పెట్టుబడి సాయం ప్రారంభించి ఈ రోజు వరకు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని రైతుల ఖాతాలలో ఎకరాకు పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. ఈ రోజు వరకు ఐదు ఎకరాల వరకు సాగు భూమి ఉన్న రైతుల ఖాతాలలో నిధులు జమ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు.

## వీరశైవ కల్యాణ మండపం పునర్నిర్మాణానికి
# ఇరవై లక్షలు అందించే ఏర్పాటు చేస్తాం...

▸▸ గతంలో ఎన్నో నిధులు ఇచ్చాను
▸▸ ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి


వీరశైవ మంటపంలో మాట్లాడుతున్న పట్నం.

**తాండూరు, మేజర్ న్యూస్ (జూన్ 20):** తాండూరు పట్టణంలోని వీరశైవ కల్యాణ మండపం పునర్నిమానానికి అన్నీ రకాల సహాయ సహకారాలు అందిస్తా అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. కల్యాణ మంటపం అగ్ని ప్రమాదానికి గురి కావడం బాధాకరం అని అన్నారు. వీరశైవ కల్యాణ మంటపంను శుక్రవారం నాడు ఆయన విజిట్ చేశారు. సమాజం ప్రతినిధులతో కలిసి ఆయన ప్రమాదానికి గురైన చోటును చూసారు ఈ సందర్భంగా ప్రభుత్వచీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్యాణ మంటపం పునర్నిమానానికి ఇరవై లక్షల రూపాయలు అందించే ఏర్పాటు చేస్తా అని పేర్కొన్నారు.

గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు నిర్మాణానికి,సీసీ రోడ్లు,తదితర అభివృద్ధి పనులకు ఇరవై ఐదు లక్షల రూపాయలు అందించినట్లు మహేందర్ రెడ్డి గుర్తు చేశారు. మహేందర్ రెడ్డి గతంలో ఎన్నో నిధులు ఇచ్చారు అని వీరశైవ సమాజం ప్రతినిధులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కరణం పురుషోత్తంరావు,డాక్టర్ సంపత్ కుమార్, రఘు, తోపాటు సమాజం ప్రతినిధులు వాలి శాంత్ కుమార్, ఆర్.బస్వారాజ్, రవి కుమార్,బీదర్ రాజ శేఖర్,తంబకు శేఖర్,వాలి శ్రవణ్,గౌరీ శంకర్, శశాంక్,ఎం. చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని కొడంగల్

కానరాని సిరిసిల్లా, గజ్వేల్ తరహా అభివృద్ధి
ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్




కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 20) : కొడంగల్ మున్సిపల్ అభివృద్ధిలో జాప్యం, వెనకడుగు సరైంది కాదని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బీ.గుల్షన్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్‌ను సిరిసిల్లా, గజ్వేల్ తరహాలో అభివృద్ధి చేస్తామన్న హామీ కాగితాలకే పరిమితమైందన్నారు. కోట్లాది రూపాయలు అభివృద్ధికి మంజూర్ చేస్తున్నామంటూ ప్రభుత్వం చెబుతున్నా...అభివృద్ధి కనిపించడం లేదన్నారు. కొడంగల్ అంబేద్కర్, వినాయక చౌరస్తాలు ప్రమాదాలకు నిలయాలుగా మారడంతో విస్తరణ కోసం నిధులు మంజూర్ అయినా అంబేద్కర్ చౌరస్తాలో నామమాత్రపు పనులతో చేతులు దులుపుకోవడం సరైంది కాదన్నారు. అదే విధంగా కొడంగల్‌లో శిథిలావస్థలో ఉన్న షాదీఖానాను నూతనంగా నిర్మిస్తామని నిధులు మంజూరైనట్లు ప్రొసిడింగ్‌తో చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నా.. కొంత మంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నారన్నారు. కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎం హోదాలో ఉండటంతో కొడంగల్ రూపు రేఖలు మారుతాయని భావించిన ప్రజలు అభివృద్ధి ఎందుకు చేపట్టడం లేదో, ఎవరు అడ్డుపడుతున్నారోనని ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. అభివృద్ధి గురించి అడిగే నాయకులు కానరావడం లేదని, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప ఒరిగిందేమి లేదని ఆరోపించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌పై ప్రత్యేక చొరవతో కొడంగల్ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు.

# రైతుల మేలు కొరకే అధ్యయనాలకు ఇతర మార్కెట్లకు టూర్స్...

## కర్ణాటకకు వెళ్లిన తాండూరు పాలకవర్గం



టూర్ వెళుతున్న పాలకవర్గం.

**తాండూరు, మేజర్ న్యూస్ :(జూన్ 20):** తాండూరు మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రతినిధులు శుక్రవారం నాడు కర్ణాటక రాష్టానికి బయలుదేరారు.రైతులకు మేలు చేసేందుకు ఇతర రాష్టాల్లోని మార్కెట్ల స్థితిగతులను తెలుసుకునేందుకే ఇతర రాష్టాల ప్రయాణంకు శ్రీకారం చుట్టారు.తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం తోపాటు అధికారులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా చెర్మన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు,సలహాల మేరకే కర్ణాటక లోని వివిధ మార్కెట్స్ లల్లో జరుగుతున్న ఉత్పత్తులు, రైతుల స్థితి గతులు తెలుసుకునేందుకే వెళుతున్నట్లు చెప్పారు.రైతుల కోసం కల్పిస్తున్న సదుపాయాలు, విధానాలను కూడా పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు.అన్నీ కోణాల్లో పరిశీలన చేసి రైతులకు మేలు చేసే విధానాలను అమలు చేస్తాం అని చెర్మన్ బాల్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ నర్సిరెడ్డి,యాలల సొసైటీ చెర్మన్ సురేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, జర్నప్ప,తులసీ రామ్రాథోడ్,దినేష్ సింగ్,అంజాద్ అలీ,మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ సుధాకర్,వ్యాపార వేత్త కాల్వ రాదాకృష్ణ,తోపాటు అధికారులు ఉన్నారు.

# ఆర్టీసీ ఈడి, బీఎస్ఎన్ఎల్ జిఎంలను కలిసిన ఆలూరు బిజెపి నేతలు...





చేవెళ్ల, మేజర్ న్యూస్(జూన్ 20): చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఆలూరు గ్రామ బిజెపి నేతలు హైరాబాద్ జోన్ ఆర్టీసీ ఈడి, బీఎస్ఎన్ఎల్ జిఎంలను కలిశారు. ఆలూరు స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇచ్చిన లెటర్ ను శుక్రవారం ఆర్టీసీ ఈడికి అందజేశారు.ఈడి తక్షణమే స్పందించి ఆలూరు స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపేలా చర్యలు తీసుకొని పరిశీలించాలని రంగారెడ్డి ఆర్ఎం, హైదరాబాద్ ఆర్ఎం, మహబూబ్ నగర్ ఆర్ఎంలను ఆదేశించారు.అదే విధంగా ఆలూరు గ్రామంలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలని బిఎస్ఎన్ఎల్ జిఎంను కలిశారు. ఆయన తక్షణమే స్పందించి గ్రామంలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు కుమ్మరి కృష్ణ, కమ్మరి మోహన్, సారా వెంకటేష్, పులుమామిడి మల్లేష్ తదితరులున్నారు.

# సెమ్స్ ఒలంపియాడ్ పరీక్షలో శిశుమందిర్ విద్యార్థుల ప్రభంజనం...

## ప్రధానాచార్యులు కె. మల్లేష్...


**విద్యార్థికి నగదు ప్రోత్సాహం ఇచ్చి ప్రశంసిస్తున్న ప్రిన్సిపల్, పాఠశాల అధ్యక్షుడు.**

**పరిగి. మేజర్ న్యూస్ (జూన్ 20)** సెమ్స్ ఒలంపియాడ్ పరీక్షలో శిశు మందిర్ విద్యార్థుల ప్రభంజనం సృష్టించారని పాఠశాల ప్రధానాచార్యులు కె. మల్లేష్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిగి పట్టణంలోని స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ పరిగి పాఠశాల విద్యార్థులు సెమ్స్ ఒలంపియాడ్ పరీక్షలో ప్రభంజనం సృష్టించడం చాలా సంతోషంగా ఉంద న్నారు. పాఠశాలకు చెందిన ఆర్. రుత్విక్ స్టేట్ 3వ ర్యాంకు, జి. పావని జోనల్ స్థాయిలో 5వ ర్యాంకు, యు. సాయి రక్షిత జోనల్ స్థాయిలో 14వ ర్యాంకు, కె. సహస్ర జోనల్ స్థాయిలో 14వ ర్యాంకు, సీహెచ్, ఖ్యాతి శ్రీ 17వ ర్యాంకు సాధించడం సాధించినట్లు తెలిపారు. పాఠశాల అధ్యక్షుడు రాచూరి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా స్టేట్ ర్యాంకు సాధించిన ఆర్. రుత్విక్ కు రూ.1000 నగదును అందజేశారు. ఇలాంటి ర్యాంకులు భవిష్యత్తులో మరిన్ని సాధించాలని విద్యార్థులను ఆచార్యులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆచార్య మాతాజీలు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రయోజనాలే ముఖ్యం

## మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్


**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ నరసింహులు యాదవ్**

శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్ 20):

కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ అన్నారు.మూడు చింతలపల్లి పురపాలక సంఘం నారాయణపూర్ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వం మంజూరు చేసిన 8 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి,కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు.సందర్భంగా ఏఎంసి చైర్మన్ నర్సింలు యాదవ్ మాట్లాడుతూ గతంలో 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఒక్క ఇల్లు అయినా కట్టియ్యలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన18 నెలలోనే నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అఖిలేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు బండి జగన్నాథం, దామోదర్ రెడ్డి, హరి మోహన్ రెడ్డి, గుర్రం బస్వారెడ్డి, తుంకి రమేష్, కీసరి భానుచందర్, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమం

▸▸ పిఆర్టియు ఆధ్వర్యంలో పదవి విరమణ ఏర్పాట్లు
▸▸ యాలాల పిఆర్టియు కృష్ణరెడ్డి
▸▸ ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాక

**యాలాల మేజర్ న్యూస్ :(జూన్ 20)**

ఎస్వీఆర్ గార్డెన్స్‌లో తాండూరు పిఆర్టియు యాలాల్ మండల శాఖ ఆధ్వర్యంలో పదవి విరమణ మహోత్సవం గత 35 సంవత్సరాలుగా తన ఉద్యోగ జీవితాన్ని విద్యా సేవకే అంకితంగా మార్చుకొని నిరంతరం నూతన తరం కోసం విద్యాబోధనలో ప్రతిభ కనబరిచిన మొగులయ్య ప్రధానోపాధ్యాయుడు అగ్గనూరు ఉజ్వలంగా ఉద్యోగ విరమణ కార్యక్రమానికి తాండూరు నియోజకవర్గ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొని జయప్రదం చేద్దాం.

# మున్సిపల్ కార్మికులకు ఉచితంగా వైద్య శిబిరం...





మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 20)ః మణికొండ మున్సిపల్‌లోని భారత్ వికాష పరిషత్ తెలంగాణ ప్రాంత సంపర్క్ వైస్ ప్రసిడెంట్ రఘు సతీష్ కుమార్ మెడికవర్ హస్పిటల్ మాదాపూర్ సహకారంతో 300 మంది మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు శుక్రవారం ఉచితంగా వైద్య శిభిరం ఏర్పాటుచేయగా ముఖ్యఅతిధిగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్మికులకు బ్లడ్ ప్రజర్, షుగర్, హర్ట్‌రేట్, షుగత్, గైనకాలజీ, జనరల్‌ఫిజియో, కాన్సర్ టెస్ట్‌లతో పాటు పలు టెస్టులను చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం బోజన సధుపాయాలను ఏర్పాటుచేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె. వెంకట్‌రెడ్డి, భారత వికాస్ పరిషత్ ప్రాంత ప్రసిడెంట్ శేఖర్ గుప్తా, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, స్పెషల్ ఆఫిసర్ శ్రీనివాస్‌రావు, జిజాబాయి మణికొండ బ్రాంచ్ ప్రసిడెంట్ ఎం. పెంటారెడ్డి, సెక్రటరీ బాల భారతి, ఫైనాన్స్ సెక్రటరీ హరిహర అజయ్‌కుమార్, బీరప్ప, సిద్దప్ప, ర వికాంత్‌రెడ్డి, వందన, రాఘవరెడ్డి, కె.వెంకటరెడ్డి, దేవరపల్లి రమణారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కరానికే రెవెన్యూ సదస్సులు



## పీఏసీఎస్ డైరెక్టర్ సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ ( జూన్ 20): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం ద్వారా నిర్వహించే రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని పీఏసీఎస్ డైరెక్టర్ సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం కందుకూరు మండలంలోని ముచ్చర్లలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మాజీ సర్పంచ్ ఇంజమూరి రామచంద్రారెడ్డి, రైతులతో కలిసి అర్జీలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూములు, సర్వే నంబర్ మిసింగ్, పట్టా పాస్‌బుక్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీనకరించడం,సాదాబైనామ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులో స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.సదస్సులో సీనియర్ అసిస్టెంట్ సురేందర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## -రావులపల్లిలో వైద్య శిబిరానికి మంచి స్పందన

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 20) : గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రావులపల్లి మాజీ సర్పంచ్ రాంచంద్రయ్యగౌడ్, ముడిమ్యాల పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్ అన్నారు. మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో యశోద (మలక్‌పేట్) వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో 133మందికి వివిధ రోగాలకు సంబంధించి వైద్య పరీక్షలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లితే వేలకువేలు ఖర్చు అవుతాయని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తుండడంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు శ్రావ్య, సింధు, రియోరెడ్డి, ఆశోక్, ప్రియా, మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు



కుమార్, కావలి సత్యనారాయణరెడ్డి, హన్మంత్‌రెడ్డి, యాదయ్య, పంచాయతీ కార్యదర్శి లింగం, గ్రామస్తులు, యువకులు ఉన్నారు.

# 100 రోజుల ప్రణాళికలో మున్సిపల్ సిబ్బందికి హెల్త్ క్యాంప్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూన్ 20) :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ, నీలం సంజీవరెడ్డి నగర్ కాలనీలోని చలసాని కల్యాణ మండపంలో మున్సిపల్ సిబ్బందికి హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.పారిశుద్ధ్య కార్యక్రమాలలో నిత్యం ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తూ స్వచ్ఛ తుర్కయాంజల్ కోసం పాటుపడుతున్న సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని, మాస్కులు, గ్లౌసులు ధరించాలని మున్సిపల్ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, నాయకులు మర్రి మహేందర్ రెడ్డి, సామ బీం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కందుకూరు,మేజర్‌న్యూస్ (జూన్ 20):పారిశుద్ధ్య కార్మికునిగా విధుల నిర్వహిస్తున్న ఈశ్వరయ్య గుండెపోటుతో మరణించారు. కందుకూరు మండలం లేమూర్ గ్రామానికి చెందిన డప్పు ఈశ్వరయ్య సరస్వతిగూడ గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తున్నారు. శుక్రవారం ఉదయం ఒక్కసారిగా గుండె పోటు రావడంతో మరణించాడు.విషయం తెలుసుకున్న మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ క ంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, కందుకూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, మాజీ సర్పంచ్‌లు బూసరమోని యాదయ్య, బూసరమోని రాము , గుల్వి నర్సింహ, నాయకులు డిల్లీ శ్రీధర్,కాల్వ శ్రీనివాస్, అల్వాల మహేందర్, గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నరేష్, బూసరమోని మల్లేష్, కాల్వ రవిందర్, ఇంద్రసేన తదితరులు కలిసి భౌతికకాయానికి నివాళ్లర్పించారు. అనంతరం మృతుని భార్య జంగమ్మ పేరుపై ఉన్న బ్యాంక్ ఖాతాలో 70 రూపాయలను డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పారిశుద్ధ్య కార్మికునిగా పనులు చేయడం అంటే ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించడం సహసించదగ్గ విషయమన్నారు. మా గ్రామానికి పారిశుద్ధ్య కార్మికుని ఎనలేని సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాటరీ పరిశ్రమలో కార్మికుడి దుర్మరణం



ఫరూఖ్‌నగర్, మేజసర్‌న్యూస్ (జూన్ 20): బ్యాటరీ పరిశ్రమలో ప్రమాదవశాత్తు కార్మికుడు మృతిచెందిన సంఘటన ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చిల్కమర్రి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల ద్వారా తెలిసిన వివరాల ప్రకారం శంషాబాద్ మండలం ఊటుపల్లి గ్రామానికి చెందిన అల్వాల్‌రెడ్డి (51) ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చిల్కమర్రి గ్రామంలో ఉన్న బ్యాటరీ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఇందులో బాగంగానే శుక్రవారం పరిశ్రమలో వెల్డింగ్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం షాద్‌నగర్ పట్టణంలోని వివో ఆసుపత్రికి తరలించగా అప్పటి కే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కార్మిక సంక్షేమ సంఘం నాయకుడు పినపాక ప్రభాకర్ వెంటనే ఆసుపత్రికి చేరుకుని ప్రమాద సంఘటన వివరాలు తెలుసుకున్నారు. అల్వాల్ రెడ్డి మృతపట్ల పరిశ్రమ యాజమాన్యం స్పందించాలని లేదంటే ఆందోళనలు తప్పవని ఆయన తెలిపారు.

# ఘనంగా అమ్మవారి దేవాలయ వార్సికోత్సవం



మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 20)ః మణికొండ మున్సిపల్‌లోని క్వార్టర్స్‌లో వాటర్ ట్యాంక్ పక్కన గల నాగులమ్మ దేవాలయం 18వ వార్షికోత్సవం సందర్భంగా మణికొండ మున్సిపల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కో అప్షన్ నెంబర్ జె.సిద్దప్ప, ఎం.రాఘవరెడ్డి, బి. రవికాంత్‌రెడ్డి, డి. రాజేష్, బి. శివకుమార్, బి. బీరప్ప, కేశవచారి, లక్ష్మణ్, ఈ. నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి మండలానికి రుణపడి ఉంటాం...

▸▸ మండలానికి సంక్షేమ పథకాలను అందిస్తా... ▸▸ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**మర్పల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 20)ః** మర్పల్లి మండలానికి రుణపడుతూ సంక్షేమ పథకాలను అందిస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు. శుక్రవారం మర్పల్లి మండలాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా మర్పల్లి మండలానికి చెందిన 263 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అదేవిధంగా కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను సభాపతి అందజేశారు. ఈ సందర్భంగా సభాపతి ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ... పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

మొదటి విడతలో మంజూరైన ఇండ్లను వచ్చే ఉగాదినాటికి పూర్తిచేసి గృహప్రవేశాలు నిర్వహించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.దేశంలో పేదల కోసం కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే లక్ష్యంతో నాటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధి దేశ ప్రజలకు ఎంతో సేవ చేశారని సభాపతి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం కూడా అదే ఆశయంతో పనిచేస్తుందని ఆయన తెలిపారు. అందుకే రాష్ట్రంలోని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన వాళ్ళు వెంటనే పనులను మొదలు పెట్టి పూర్తి చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మొత్తం నాలుగు విడతల్లో లబ్దిదారుల బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురు చూడకుండా లబ్దిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్దిదారుల ఖాతాలో వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఏడాది నాలుగు లక్షల యాభై వేల ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్లో 22 వేల 500 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. స్పీకర్ హోదాలో ఉండడంతో వికారాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 7000 ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని, మన నియోజకవర్గంలో కూడా స్వంత ఇల్లు లేని పేదలందరికి ఏడాదికి కొంతమందికి చొప్పున అందరికి ఇళ్ళను మంజూరు చేయిస్తామని ఆయన తెలిపారు. ఓట్లు వేసిన, వేయనోళ్ళు అనే బేధం లేకుండా రాజకీయాలకు అతీతంగా పేదలకు అందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు.

ఇండ్ల మంజూరు విషయంలో అర్హులైన పేదల గుర్తించి వారి సొంత ఇంటి కలను నెరవేర్చే విదంగా స్థానిక నాయకులు, అధికారులు కృషి చేయాలని సభాపతి ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభు త్వం కాదని ఇది పనిచేసే చేష్టల ప్రభుత్వమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశాలతో పాటుగా ఇవ్వని హామీలను కూడా చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు అందరు ఆర్‌టిసి బస్సులలో ఉచితంగా ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని అదేవిధంగా500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్నామని ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలో వైద్య, నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల ఏర్పాటుతోపాటు జాతీయ, రాష్ట్ర రహదారులకు అనుసంధానంగా రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల మేరకు మహిళలకు 2500 రూపాయల చొప్పున అదేవిధంగా కల్యాణ లక్ష్మి కింద తులం బంగారాన్ని ఇచ్చిన మాట కట్టుబడి అందజేస్తామని అని తెలిపారు. ప్రజలందరికీ ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉంటూ నిష్పక్షపాతంగా సేవలందించాలని సభాపతి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మోహన్ కృష్ణ, ఎంపిడిఓ రాజ్ మల్లయ్య, తహసిల్దార్ పురుషోత్తం, హౌసింగ్ డి.ఇ.సయ్యద్ సాజిద్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్‌లను అందజేస్తున్న దృశ్యం

# మైనార్టీ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు

▸▸ మేడ్చల్ నియోజకవర్గంలో 200 మందికి పంపిణీ

▸▸ కాంగ్రేస్ నేత వజ్రేష్ యాదవ్ పిలుపు



**కీసర,మేజర్ న్యూస్ (జూన్,20):** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న ఇందిరమ్మ మహిళా పథకం కింద, మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన మైనార్టీ వర్గాల మహిళలకు 200 ఉచిత కుట్టు మిషన్లు మంజూరయ్యాయి. ఈ మిషన్లను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం నేడు ఉదయం 10:00 గంటలకు, నాగారం మెయిన్ రోడ్డులోని సాయిబాబా దేవాలయం సమీపంలోని ప్రభుత్వ మైనార్టీ బాలికల పాఠశాలలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన ఏ, బీ బ్లాక్ అధ్యక్షులు, మండల, మున్సిపల్, కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ సోదరులు, కార్యకర్తలు హాజరై మైనారిటీ మహిళలకు ఈ సమాచారం చేరవేసి, లబ్ధిదారులను సమయానికి తీసుకురావాలని వజ్రేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# రుద్రారం అంజిల్‌రెడ్డి కుటుంబాన్ని పరమార్శించిన ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి


రుద్రారంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జూన్ 20)ః** పెద్దేముల్ మండల రుద్రారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పి. అంజిల్‌రెడ్డి తండ్రి పి.బాల్‌రెడ్డి ఈ నెల 18(బుదవారం) స్వగ్రామంలో మృతి చెందటంతో శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి వారి కుంటుబాన్ని పరమార్శించాడు. ఆంజిల్‌రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి అదధైర్యపడవద్దని తప్పకుండా అండగా ఉంటామన్నారు. మృతి చెందిన బాల్‌రెడ్డి గతంలో రుద్రారం గ్రామ సర్పంచ్‌గ కూడ పనిచేశారని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పి. లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. ఆయన సేవలు నేటికి మరువలేమన్నారు. తన ప్రగాఢ సానుభూతిని తెల్పి బాల్‌రెడ్డి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాధించాలని ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి అకాక్షించారు. వారితో పాటు పెద్దేముల్ మండల తట్టెపల్లి పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, పెద్దేముల్ మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు మారేపల్లి బలవంతురెడ్డి, జిల్లా యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి ,పెద్దేముల్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు దాసరి చిన్న నర్సిములు, నర్సపూర్ సీనియర్ నాయకుడు ఉప్పరి ఎల్లప్ప, ఆనంత్‌రెడ్డి, పెద్దేముల్ మండల యువ నాయకుడు కిరణ్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి...

బీజెపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సధానంద రెడ్డి వెల్లడి



**వికారాబాద్,మేజర్‌న్యూస్(జూన్ 20)ః** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజెపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సధానంద రెడ్డి తెలిపారు.బుధవారం నాడు సాయంత్రం 6 గంటలకు వికసిత్ భారత్ సేవా సుపరిపాలన లో భాగంగా వికారాబాద్ మండలం గొట్టిముక్కుల గ్రామంలో మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో సంకల్ప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి మాట్లాడుతూ.... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు వన్ నేషనల్ వన్ రేషన్, ఉచిత గ్యాస్, సిసి రోడ్లు,ఎల్ఈడి లైట్లు, స్మశానం వాటికలు, 70 సంవత్సరాలు దాటినా వృద్ధులకు 5 లక్షల ఉచిత భీమా, ఇలా చాలా పథకాలు ప్రతి గ్రామంలో అమలు అయ్యాయని తెలిపారు.ప్రతి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పథకాలు అందాయని ఆయన తెలిపారు. 2047సంవత్సరం నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉండే విధంగా ప్రణాళిక రూపొందించిన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గ్రామంలో వచ్చిన కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షులు లింగం మరియు నరేష్ తో పాటు పార్లమెంట్ కోకన్వీనర్ అమరేందర్ రెడ్డి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ బసవలింగం, సీనియర్ నాయకులు చంద్రశేఖర్,నరసింహారెడ్డి,అర్ధ రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గోపాల్, శ్రీశైలం,దళిత మోర్చా జిల్లా నాయకులు మల్లేష్, మండల ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి,మండల కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు సీతారాం రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లోఘనంగా ప్లాంట్స్ గివింగ్ డే కార్యక్రమం


మొక్కలతో విద్యార్థులు, తల్లిదండ్రులు

**కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 20):** స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ పర్యావరణ సంస్థ సంయుక్తంగా ప్లాంట్స్ గివింగ్ డే కార్యక్రమాన్ని శుక్రవారం మోడల్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పండ్లను ఇచ్చే మొక్కను తల్లికి, నీడనిచ్చే మొక్కను తండ్రికి విద్యార్థులు అందించారు. అనంతరం ప్రిన్సిపల్ విష్ణుప్రియ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ద్వారా తల్లిదండ్రులకు,గ్రామస్తులకు అవగాహన కల్పించాలని ప్రిన్సిపల్ సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్ డీజిల్ కొరకు భిక్షాటన



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 20 ) : మండల పరిదిలోని గట్టుఇప్పల పల్లి గ్రామంలో గతకొన్ని రోజులుగా గ్రామ పంచాయతీ పరిధిలో చెత్త సేకరణ ఆపేయడం జరిగింది. గ్రామంలో పేరుక పోయిన చెత్త గురించి గ్రామ పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించగా చెత్త సేకరణకు ట్రాక్టర్‌కు అవసరమైన డిజీల్‌కు డబ్బులు లేవని అందువల్ల ట్రాక్టర్ తాళం చెవి తలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి ఎంపిడీఓ శ్రీకాంత్‌కు అప్పజెప్పడం జరిగిందని తెలపడంతో ప్పందించిన గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులంతా కలిసి కిరాణా షాపులు, కొంతమంది దాతల వద్ద బిక్షాటన చేసి 11350 రూపాయలను సేకరించి గ్రామ కారోబార్ నరేష్ కి అందించి రేపటి నుండి మళ్లీ యదా విదిగా చెత్త సేకరణ చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా గ్రామ కార్యదర్శికి, తలకొండపల్లి మండల ఎంపిడీఓతో కూడా మాట్లాడి గ్రామంలోని పారిశుద్య సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామ బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ అధినేత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ పంచాయతీలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తడి చెత్త - పోడిచెత్త సేకరణకు వేర్వేరుగా డబ్బాలు ఇంటింటికి అందజేయడం జరిగిందన్నారు. అలాగే ప్రతి గ్రామ పంచాయతీకి నూతనంగా ట్రాక్టర్‌ను అందజేసి సేకరించిన తడి పోడి చెత్తను వేర్వేరుగా చేసి వాటికి గ్రామసమీపంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంపోస్టు యార్డులోకు తరలించడం జరిగేదన దానివలన గ్రామంలో ఈగలు, దోమల నివారణ జరిగేదని కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లకు డిజిల్‌కు డబ్బులు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. చెత్త సేకరణ ఆగిపోయి వర్షాకాల ప్రభావం వల్ల ఈగలు, దోమల బెడద ఎక్కువైందని, చెత్త వర్షానికి తడిసి గ్రామంలో మురుగు వాసన వస్తుందని గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేకపోతే గ్రామస్థులతో కలిసి తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని దవారు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ అద్యక్షుడు ఏదుల రాజు, ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు శరత్ చంద్ర శర్మ, మండల కృష్ణయ్య, అశోక్ గౌడ్, జైపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బోల్లి కృష్ణయ్య, బొంబాయి రాజు, ఏదుల విజేందర్, నర్సింహా, జీవా, కొండల్, ఆంజనేయులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టండి : ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య

కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 20): కేశంపేట మండలంలోని గ్రామాల్లో వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్య పనులు చేపట్టాలని ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పుట్టోనిగూడ, వేములనర్వ, చింతకుంటపల్లి, కాకునూరు, తొమ్మిదిరేకుల, లింగంధన గామాల్లో శుక్రవారం ఆయన పర్యటించి నుంచి ఈ నెల 26 వరకు పారిశుద్య పనులు చేపట్టాలని అధికారులకు సూంచించారు. గ్రామాల్లో మురుగునీటి కాలువలు శుభ్రం చేయించాలని, రోడ్లకు ఇరువైపుల, ఇండ్ల మధ్య ఉన్న పిచ్చిమొక్కలను తొలగించాలని సూచించారు. ప్రజల నివాసముండే పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. మంచినీటి పైపులైను లీకేజీలు బాగు చేయించాలని, అధేవిధంగా కాలేజీలు, హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు పారిశుద్య పనులు లోపించకుండా చూడాలని సంభంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమాల్లో పంచాయితీ కార్యదర్శులు, పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : సీఐ గంగాధర్



కడ్తాల్, మేజర్ న్యూస్ (జూన్ 20) విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సిఐ గంగాధర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ముద్విన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గంజాయి, మత్తు పదార్థాలు ఆల్కహాల్ తీసుకోవడం వలన వచ్చే ప్రమాదాలు కలిగే అనారోగ్యాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా మారుతున్న టెక్నాలజీ ప్రకారం పిల్లలు చేసే నేరాలు,నైతిక విలువలు, విద్యార్థి దశలో క్రమశిక్షణ,చట్టం గురించి అవగాహన,సైబర్ నేరాల గురించి,కుటుంబ బాధ్యత గురించి భవిష్యత్తులో క్రమశిక్షణతో చదివితే వచ్చే జాబ్స్ గురించి, వివిధ రకాల కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. కల్తీకల్లు డ్రగ్స్ నివారించి మన సమాజాన్ని కాపాడుకోవాలని తమ వంతు బాధ్యతగా మన కుటుంబాలకు గ్రామస్తులకు వీటి గురించి వివరించాలని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ , కానిస్టేబుల్ రామకోటి, ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలూర్ స్టేజీ వద్ద ఎక్స్‌ప్రెస్ ఆపాలి - ఆలూర్‌లో బీఎస్ఎన్ఎల్ టావర్ ఏర్పాటు చేయాలి

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 20) ః చేవెళ్ల మండలం ఆలూర్ స్టేజీ వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపాలని శుక్రవారం ఆలూర్ గ్రామ బీజేపీ నాయకులు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆర్టీసీ ఈడీ, బీఎస్ఎన్ఎల్ జీఎంలను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆలూర్ గ్రామం నుంచి హైదరాబాద్‌కు వివిధ పనుల నిమిత్తం ఎక్కువ మంది ప్రజలు వెళ్తారని, స్టేజీ వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈడీ తక్షణమే స్పందిస్తూ ఆలూరు స్టేజీ వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపేలా చర్యలు తీసుకుని పరిశీలించాలని రంగారెడ్డి జిల్లా ఆర్ఎం, హైదరాబాద్ ఆర్ఎం, మహబూబ్‌నగర్ ఆర్ఎంలను ఆదేశించారు. అదేవిధంగా ఆలూర్ గ్రామంలో బీఎస్ఎన్ఎల్ టావర్ ఏర్పాటు చేయాలని బీఎస్ఎన్ఎల్ జీఎంను కలిశారు. తక్షణమే స్పందిస్తూ టావర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు కుమ్మరి కృష్ణ, మోహన్, వెంకటేష్, పులుమామిడి మల్లేష్ తదితరులు ఉన్నారు.



# ప్రజా సేవకుడు లక్ష్మీనారాయణ : ఘనాటే రాజు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 20):నిరంతరం ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజా సేవకుడిలా పనిచేసే వ్యక్తి మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ అని సామాజిక సంఘకర్త ఘనాటే రాజు అన్నారు. ఈ మేరకు గురువారం మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణను వారి కార్యాలయంలో రాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీలో కౌన్సిలర్ గా పదవీ బాధ్యత ముగిసిన అనంతరం కూడా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న గొప్ప వ్యక్తి మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ అని తెలిపారు.

# మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 20 ) : మండల పరిధిలోని పడకల్ గ్రామనికి చెందిన అంతేం నారాయణ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం మృతి చెందారు. నారాయణ మృతి విషయం స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు బాదిత కుటుంబానికి తన వంతు సహకారంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ నాయకులు జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, పర్వతాలు, పాండు, విజయ్ కుమార్, చందు, వెంకటయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌సేనా సోషల్ మీడియా ఇంచార్జీగా బోడ ప్రకాష్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 20) ః అంబేద్కర్‌సేనా రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సోషల్ మీడియా ఇంచార్జ్గా బోడ ప్రకాష్ నియామకమయ్యారు. అంబేద్కర్ సేన అఖిల భారత కార్యదర్శి రెడ్డిమల్ల శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. బోడ ప్రకాష్ మాట్లాడుతూ.... నాపై నమ్మకం ఉంచి పదవిని కట్టబెట్టినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరిని కలుపుకుని పనిచేస్తానని తెలిపారు. అంబేద్కర్‌సేనా అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాదనకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. పదవికి సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు.

# పాఠశాల బస్సులు, వ్యాన్‌లపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా...

### జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 20):** జిల్లాలో పాఠశాలలు తిరిగి తెరుచుకుంటున్న నేపథ్యంలో, విద్యార్థుల రవాణాకు ఉపయోగించే పాఠశాల వ్యాన్లు, బస్సులపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి శుక్రవారం జిల్లా పోలీసు అధికారులకు టెలీ కాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.... పాఠశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. ముఖ్యంగా, విద్యార్థులను తీసుకెళ్లే వాహనాలకు గుర్తింపు పొందిన డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తులనే డ్రైవర్లుగా నియమించాలి అని స్పష్టం చేశారు. అలాగే, రవాణాకు ఉపయోగించే వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ కలిగి ఉండాలి అని ఆదేశించారు. కాలం చెల్లిన లేదా ఫిట్‌నెస్ లేని వాహనాలను విద్యార్థుల రవాణాకు ఉపయోగించరాదని హెచ్చరించారు.

**ఎస్పీ గారు ఇచ్చిన కీలక ఆదేశాలు:**

- **వాహన పత్రాలు:** వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు (రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పర్మిట్, కాలుష్య నియంత్రణ పత్రం – పియుసి) సక్రమంగా ఉండాలి. పత్రాలు లేని వాహనాలను సంబంధిత అధికారులతో కలసి తక్షణమే సీజ్ చేయాలని ఆదేశించారు.
- **డ్రైవర్ల వివరాలు:** డ్రైవర్ల పూర్తి వివరాలు, వారి చిరునామా, ఫోన్ నంబర్లు, పోలీస్ వెరిఫికేషన్ నివేదికలను పాఠశాల యాజమాన్యం వద్ద తప్పనిసరిగా ఉంచుకోవాలి. డ్రైవర్ల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలి.
- **డ్రంక్ & డ్రైవ్ పై నిఘా:** డ్రైవర్లు డ్రంక్ & డ్రైవ్ చేయకూడదని ఎస్పీ గారు గట్టిగా హెచ్చరించారు. యాజమాన్యాలు డ్రైవర్ల అలవాట్లపై నిఘా పెట్టాలని, మద్యం సేవించి వాహనం నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
- **సీటింగ్ సామర్థ్యం:** వాహనాల సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించకూడదు. ఇది ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఓవర్‌లోడింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.
- **వేగ పరిమితి:** పాఠశాల వాహనాలు నిర్ణీత వేగ పరిమితిని మించకుండా చూసుకోవాలి. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, రద్దీ ప్రాంతాల్లో వేగ పరిమితిని తప్పనిసరిగా పాటించాలి.
- **పాఠశాలల బాధ్యత:** పాఠశాల యాజమాన్యాలు తమ వాహనాల్లో సీసీ కెమెరాలు, స్పీడ్ గవర్నర్‌లు ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి వాహనంలో తప్పనిసరిగా మహిళా సహాయకులు లేదా కేర్ టేకర్ ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించడానికి హెల్ప్‌లైన్ నంబర్లను వాహనం వెలుపల స్పష్టంగా ప్రదర్శించాలి.
- **తనిఖీలు:** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పాఠశాల బస్సులు, వ్యాన్లను అకస్మికంగా ఆర్‌టిఏ అధికారులతో కలసి తనిఖీ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగాలని సూచించారు.
- **అవగాహన కార్యక్రమాలు:** డ్రైవర్లకు, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, భద్రతా ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పాఠశాల యాజమాన్యాలకు సూచించారు.

ఈ చర్యలన్నీ విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి దోహదపడతాయని, ప్రజలు, తల్లిదండ్రులు కూడా విద్యార్థుల రవాణా పైన నిఘా పెట్టాలని, ఏమైనా నిబంధనల ఉల్లంఘనలు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కె. నారాయణ రెడ్డి, కోరారు. పోలీసులకు సహకరించి విద్యార్థుల భద్రతకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.




# మెండి బకాయిలు సకాలంలో చెల్లించాలి

- రూ.12కోట్ల టర్నోవర్‌తో సంఘం కొనసాగుతుంది
- 60 శాతం రుణాలు రికవరి జరిగితేనే కొత్త రుణాలు
- తట్టెపల్లి సీఈఓ రాజమౌళి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 20):**

రైతులు తీసుకున్న మెండి బకాయి రుణాలు సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సీఈఓ) రాజమౌళి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల జైరాంతండా, ఆత్మార్‌తండా, తట్టెపల్లి,ఇందూరుతో పాటు పలు గ్రామాలకు పర్యటించి మెండి బకాయిలు ఉన్న రైతులు తీసుకున్న రుణాలను సకాలంతో చెల్లించి మల్లి కొత్త రుణాలకు సహకరించాలని కొరారు. రైతులు తీసుకున్న మెండి బకాయిలు, పంట రుణాలు సకాలంలో చెల్లించక పోతే ఇతర రైతులకు కొత్త రుణాలు ఇచ్చేందుకు ఆస్కారం ఉండదన్నారు. కనీసం ఈ నెల చివరి వరకు 55శాతం నుండి 60 శాతం వరకు మెండి బకాయి రుణాలు చెల్లించాలని సీఈఓ తెలియచేశారు. 35 మంది రైతుల వద్ద రూ.70లక్షల మెండి రుణాలు బకాయిలు ఉన్నాయని తెలియచేశారు.గతంలో కూడ పలు మార్లు నోటీసులు కూడ ఇవ్వడం జరిగిందని , రైతులు తీసుకున్న దీర్ఘకాలిక రణాలు సకాలంలో చెల్లించక పోతు రెండు, మూడు నీటీసులు జారీ చేసి అట్టి భూములను ఉన్నతాధికారులు వచ్చి వేలం వేయటం జరుగుతుందన్నారు. సకాలంలో రుణాలు చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు.మెండి బకాయిలు చెల్లిస్తే చైర్మన్, పాలక వర్గం సమావేశం అయి మల్లీ కొత్త రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.



రైతులకు మెండి బకాయిలు కట్టాలని కోరుతున్న సీఈఓ రాజమౌళి

**రూ.12కోట్ల టర్నోవర్‌తో...**

పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక సహకార సంఘం రూ.12కోట్ల టర్నోవర్‌తో కొనసాగుతుందని సీఈఓ రాజమౌళి తెలియచేశారు.రైతులు తీసుకున్న రుణాలు, మెండి బకాయిలు సకాలంలో చెల్లిస్తే బ్యాంకు ఎన్ని రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. పంట రుణాలతో పాటు రైతులకు బంగారు రుణాలు కూడ చైర్మన్ లక్ష్మారెడ్డి, సహకారంతో పాలక వర్గం సహకారంతో అందచేయడం జరుగుతుందన్నారు.

**జులై నుండి ఖరీఫ్ రుణాలు...**

పంట రుణాలు తీసుకోని సకాలంలో చెల్లించిన రైతులకు ఖరీఫ్ రుణాలు ఇవ్వడం జరుగుతుందని సీఈఓ రాజమౌళి తెలియచేశారు. ఈ ఏడాది ఖరీఫ్‌ల్లో కోటి రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.అదేవిదంగా రైతులకు పంట రుణాలతో పాటు సకాలంలో ఎరువులు కూడ అందచేయడం జరుగుతుందన్నారు. అందుకు రైతులు సహకరించి సకాలంలో మెండి బకాయిలు చెల్లించి సంఘం లభివృద్ధికి సహకిరంచాలని కోరారు.

# కట్ట మైసమ్మ తల్లి - మానస దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా...

### విగ్రహ దాత చిన్నము రాజు సాయినాథ్ గౌడ్‌కు స్థానికుల నుంచి ప్రశంసలు



ప్రతిష్ట మహోత్సవంలో దాతలు, పుర ప్రముఖులు

**కీసర,మేజర్ న్యూస్(జూన్,20):** శ్రీ కట్ట మైసమ్మ తల్లి మరియు శ్రీ మానస దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శ్రద్ధాభక్తులతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి గూడూరు ఆంజనేయులు గౌడ్, అన్నము రాజు శ్రీనివాస్, రజినీకాంత్, బద్రీనాథ్ తదితరులు హాజరై, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ మెంబర్ చిన్నము రాజు సాయినాథ్ గౌడ్ విగ్రహ దాతగా అందరి ప్రశంసలు పొందారు. ఆయన తన విరాళంతో ఈ విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమానికి ప్రాణం పోసినట్లు స్థానికులు అభినందించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య మహోత్సవం వైభవంగా సాగగా, భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.

## రైతుకు భరోసా - మూడుచింతలపల్లిలో

# రూ.3.76 కోట్లు జమ

### వానాకాలం సాగుకు ముందే సహాయంగా రైతు భరోసా నిధులు



జిల్లా వ్యవసాయ అధికారిణి కె.చంద్ర కళ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్,20):** తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా అన్న దాతకు ఆర్థికంగా అండగా నిలుస్తోందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి చంద్రకళ తెలిపారు. శుక్రవారం నాడు మూడుచిం తలపల్లి మండలంలో 4859 మంది రైతుల ఖాతాల్లోకి ఇప్పటివరకు రూ.3.76 కోట్ల నిధులను విడతలవారీగా జమ చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ, వానాకాలం సాగు ప్రారంభానికి ముందే నిధుల జమపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.జిల్లాలోని మిగతా మండలాల్లోనూ రైతు భరోసా నిధుల కోసం రైతుల నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విజ్ఞప్తులు వచ్చాయని, వాటిని జిల్లా ఉన్నతాధికారులు వ్యవసాయ కమిషనర్‌కు, వ్యవసాయ మంత్రికి సిఫారసు చేశారని వివరించారు. ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఆమె తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాల బస్సులను

# తనిఖీలు చేపట్టిన ఎంవిఐ...





స్కూల్ బస్సులను పరిశీలిస్తున్న ఎంవిఐ, ఎస్సై.

**పరిగి. మేజర్ న్యూస్ (జూన్ 20)** పరిగి పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల బస్సులను శుక్రవారం పరిగి ఎంవీఐ వీరేంద్ర నాయక్ స్థానిక ఎస్సై సంతోష్ కుమార్‌తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ బస్సులకు ఫిట్ నెస్, ఇన్సూరెన్స్, బస్సుల కండిషన్, అర్హత గల డ్రైవర్లు ఉన్నారా లేదా అనే వివరాలు తెలుసుకున్నారు.

# నెలాఖరులోగా 100 శాతం ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలి

**జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారులకు : కలెక్టర్ మను చౌదరి ఆదేశం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 20):** మేడ్చల్ జిల్లాకు మంజూరైన 1,409 ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్‌ను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో తన చాంబరులో గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ,.. ఇప్పటివరకు జిల్లాకు మంజూరైన 1,409 ఇళ్లలో 516 ఇళ్లకు మాత్రమే గ్రౌండింగ్ పూర్తైందని, మిగిలిన 900 ఇళ్లను 10 రోజుల్లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయడం కోసం 8 మంది అసిస్టెంట్ ఇంజినీర్లకు ఒక్కొక్కరికి 125 ఇళ్ల చొప్పున బాధ్యతలు అప్పగించాలని, వారు ఇంటింటా తిరిగి వచ్చే వారంలోగా గ్రౌండింగ్ పనులు ప్రారంభించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక కోటాకు సంబంధించిన 1,000 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఎల్ 2 జాబితాలో ఉన్న అర్హులైన



ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పనుల పై. అధికారులతో కలెక్టర్ మను చౌదరి సమీక్ష

లబ్ధిదారులకు కేటాయించాలని ఆయన సూచించారు. ఇంకా, బేస్‌మెంట్ నిర్మాణానికి డబ్బులలేమితో ఇళ్ల నిర్మాణాన్ని కొనసాగించలేకపోతున్న లబ్ధిదారులను మహిళా సంఘాల్లో చేర్పించి, వారికి రూ.1 లక్ష రుణాలను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ అధికారులకు సూచించారు. తద్వారా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ రమణమూర్తి, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను తక్షణమే ఆపాలి

**▸▸ ఏఐవైఎఫ్ డిమాండ్**

**▸▸ జూన్ 23న ఛలో రాజ్ భవన్ పిలుపు**




గోడ పత్రికని విడుదల చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూన్,20):** ఈసీఐఎల్‌లో మేడ్చల్ జిల్లా ఏఐవైఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జూన్ 23న “ఛలో రాజ్ భవన్” కార్యక్రమానికి సంబంధించి గోడపత్రికను శుక్రవారం విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం అమాయక గిరిజనులను లక్ష్యంగా చేసుకుని “ఆపరేషన్ కగార్” పేరిట నరమేధానికి పాల్పడుతున్నదని జిల్లా కార్యదర్శి తోకల సత్య ప్రసాద్ అన్నారు. మావోయిస్టులతో శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నప్పటికీ కేంద్రం తుపాకీల మార్గమే ఆశ్రయించిందని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లో ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు జరుగుతున్న చర్యలే ఈ దమనకాండకు కారణమని ఆయన చెప్పారు.

జిల్లా అధ్యక్షుడు సల్మాన్ బిగ్ మాట్లాడుతూ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మావోయిస్టులను మార్చి 26 నాటికి అంతం చేస్తామన్న ప్రకటన వెనుక రాజకీయ మత చిచ్చు దాగి ఉందని అన్నారు. శాంతి చర్చలు జరిపి ఆదివాసీల హక్కులను కాపాడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు, నాయకులు ఎం. శేఖర్, కౌన్సిల్ సభ్యులు రజిని, కోమల, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్కెపల్లిని మరో లగచర్లగా చేయకండి సార్..

**▸▸ గోశాల భూనిర్వాసితులంతా నిరుపేదలే..**

**▸▸ ఒక్కొక్కరికి 1000 గజాలు భూమి ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం కల్పించండి.... ▸▸ ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**మొయినాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 20)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్కెపల్లి రెవెన్యూలో గల 180 సర్వే నెంబర్ల లో 99.14 గుంటల భూమి రాష్ట్ర ప్రభుత్వం గోశాల నిర్మించేందుకు భూములు తీసుకుంటుంది కాబట్టి భూములు కోల్పోతున్న రైతులకు ప్రతి కుటుంబానికి వెయ్యి గజాల భూమి దాంతోపాటు గోశాల నిర్మించిన తర్వాత ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ప్రభుత్వం కల్పించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఎమ్మెల్యే కాల యాదయ్య శుక్రవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాగాంధీ గ్రామంలోని నిరుపేద రైతులకు రెండు ఎకరాలు చొప్పున ఎస్సీలకు బీసీలకు సుమారు 50 కుటుంబాలకు సాగు చేసుకుని పంటలు పండించేందుకు పంపిణీ చేసింది 70 ఏళ్లుగా ఆ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగించిన రైతులకు ఇప్పుడు కంటిమీద కులుకు లేకుండా పోయిందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద నుండి భూములు తీసుకొని అందులో గోశాల నిర్మిస్తామని నిర్ణయించింది కాబట్టి భూములను కోల్పోతున్న భూనిర్వాసితులకు ఒక్కొక్క కుటుంబానికి 1000 గజాల స్థలం దాంతోపాటు ప్రతి కుటుంబానికి భూముల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న గోశాలలో ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం



ఇవ్వాలని కలెక్టర్కు వినతిపత్రం అందించడం జరిగిందని ఆయన తెలిపారు రైతులు ఆందోళనలకు దిగితే మరో లగ్గాచెర్లగా మారే ప్రభాస్ ఉంది కాబట్టి వారికి న్యాయం చేసే బాధ్యత మన ప్రభుత్వంపై ఉందన్నారు వారి డిమాండ్లను కొంతైనా పరిష్కరిస్తే భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ ఎంకేపల్లి మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్ మాజీ ఎంపిటిసి రామ్ రెడ్డి మహేందర్ ముదిరాజ్ ఎంకేపల్లి గ్రామస్తులు ఉన్నారు.

# రైతు సమస్యలు త్వరగా పరిష్కరించాలి : సీపీఎం




**మంచాల,మేజర్‌న్యూస్,(జూన్20):** రైతు సమస్యలను త్వరగా పరిష్కరించి, రైతులందరికి రైతు భరోసా అందేలా చూడాలని సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ అన్నారు. శుక్రవారం బండ లేమూర్ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాహాసిల్దార్ ఎంవి ప్రసాద్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ బండాలేమూర్ లో భూసమస్యలతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నరన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో వాటి పరిష్కారం కోసం అనేక మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారని వాటిని త్వరగా పరిష్కరించాలని కోరారు. గ్రామం శివారు గుట్టల్లో ఉన్న పశువుల బెడద వల్ల పొలాల్లో రైతులు పంటలు సాగు చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా 20 ఏళ్లుగా అడవిలో వందలాదిగా పశువులు ఉన్నాయని, అవి రైతులు వేసిన పంటలను నష్టం చేస్తున్నాయని అన్నారు. వాటి నుండి పంటలను కాపాడుకోలేక రైతులు తమ పొలాల్లో పంటలు వేయడమే మానేయడం జరిగిందన్నారు. సుమారుగా 20 ఏళ్లుగా పంటలు వేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగుధయకమైన పొలాల్లో చెట్లు పెరిగిపోయి అడివి ప్రాంతంగా మారిందని దీనివలన రైతు భరోసా సహాయం కూడా అందిండం లేదని అన్నారు. పశువులను పట్టుకొని గోశాలలకు తరలించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది. కావున ఇప్పటికైనా ఆ పశువులన్నిటిని ఈ ప్రాంతం నుండి పట్టుకెళ్లాలని డిమాండ్ చేశారు. పశువులు లేకుండా అయితే రైతులు తమ పొలాల్లో పంటలు సాగు చేసుకుంటారని అన్నారు. పశువుల బెడద నుండి కాపాడి రైతులు పంటలు పండించుకునేలా చూడాలని అలాగే రైతు భరోసా సహాయం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె వీరయ్య, మాజీ ఎంపీటీసీ వట్టి వెంకటేష్, మల్లం జంగయ్య, బద్దుల మల్లేష్, జర్పుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల స్మశాన వాటికను కబ్జా చేసి,స్మశాన వాటికకు వెళ్లే సిసి రోడ్డును ధ్వంసం చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

- **కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్**
- **కెవిపిఎస్ ఆధ్వర్యంలో తాండూర్ డిఎస్పి వినతి పత్రం అందజేశారు**

**యాలాల మేజర్ న్యూస్:(జూన్ 20)** రాస్నం గ్రామంలో దళితుల స్మశాన వాటికను కబ్జా చేసి,స్మశాన వాటికకు వెళ్లే సిసి రోడ్డును ధ్వంసం చేసిన ఘటనల్లో కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ రాస్నం గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 129,విస్తీర్ణం 1-00 ఇట్టి భూమి దళితుల స్మశాన వాటికను కబ్జా చేసి ప్రభుత్వం దళితుల స్మశాన వాటికకు వెళ్లే సిసి రోడ్డును రాస్నం గ్రామానికి చెందిన కొంతమంది ప్రోత్బలంతో రైకల రఫీక్,రైకల ఇసుబి,రైకల మక్తర్,రైకల ముకేద్ కలిసి నిన్న అర్ధరాత్రి సమయంలో జెసిబి సహాయంతో అక్రమంగా దౌర్జన్యంగా సీసీ రోడ్డును ధ్వంసం చేసిన ఘటన తెలుసుకుని రాస్నం గ్రామానికి చెందిన గంజాయి ఆశప్ప, మరికొంత మంది కలిసి అదే రాత్రి ఘటన స్థలానికి వెళ్లి రఫిక్ కుటుంబ సభ్యులతో మా రోడ్డుని ఎందుకు ధ్వంసం చేస్తున్నారని అడగగా కులం పేరుతో దూషించారు,దళితుల స్మశాన వాటికలు కబ్జా చేసి, ప్రభుత్వం ప్రభుత్వ నిధులతో



సిసి రోడ్లు వేశారు ఇట్టి సీసీ రోడ్డుని ధ్వంసం చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి అన్నారు,లేనిపక్షంలో కేవీపీస్ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యం లో డిఎస్పీ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాస్నం గ్రామం దళితులు గంజాయి ఆశప్ప, మక్త బాలప్ప డోర్నల్ నర్సింలు, బ్యాగరి సాయిలు, బ్యాగారి అంజిలప్ప,నత్తి భాస్కర్, కుమ్మరిపల్లి లక్ష్మప్ప, కుమ్మరపల్లి వీరప్ప, గంజాయి అంజిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికకు వెళ్లే సిసి రోడ్డును ధ్వంసం చేసిన ఘటనలో తాండూర్ డిఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు



# నాగారంలో మైసమ్మ తల్లి ప్రతిష్ఠ

- చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తి సందడి
- చెరువు కట్టపై జాతర వాతావరణం
- ఆదివారం బోనాల పిలుపు



విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి

**కీసర,మేజర్ న్యూస్(జూన్,20):** నాగారం పట్టణంలోని అన్నంరాయిచెరువు కట్టపై మైసమ్మ తల్లి మరియు మానస దేవి విగ్రహాల ప్రతిష్ఠ శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రోచ్చారణలతో హోమాలు, శాంతిపాఠాలు జరిగాయి. భక్తుల నడకలతో చెరువు పరిసరాలు జాతర వాతావరణాన్ని తలపించాయి.

ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ, "నాగారం ప్రజల నమ్మకంతో తల్లి విగ్రహ ప్రతిష్ఠను చేపట్టాం. మైసమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామానికి శాంతి, ఐక్యత, అభివృద్ధి చేకూరుతుందని విశ్వసిస్తున్నా" అని పేర్కొన్నారు. తల్లి ఆశీస్సుల కోసమే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాళ్ల అశోక్ యాదవ్, కృష్ణ యాదవ్, నాగేందర్, మాజీ వార్డు సభ్యులు కౌకుట్ల శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి గౌడ్, మామిళ్ల శ్రీనివాస్, సత్యనారాయణ, రామ్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

భక్తులకు పిలుపు:

ఈ నెల 22వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుండి బోనాల కార్యక్రమం జరగనున్నందున, భక్తులు తల్లి సన్నిధిలో మొక్కులు తీర్చుకొని ఆశీస్సులు పొందాలని చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# స్కూల్స్,కళాశాలు,బస్సులను తనిఖీలు చేసిన తాండూరు పోలీసులు...

- కట్టుదిట్టమైన చర్యలకు శ్రీకారం చుట్టిన టౌన్ పోలీస్‌లు
- ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలి
- తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్ వెల్లడి

**తాండూరు,మేజర్ న్యూస్(జూన్ 20):** తాండూరు టౌన్ పోలీసులు మరో అడుగు ముందుకువేసి శుక్రవారం నాడు పాఠశాలలు,కళాశాలకు సంబం దించిన బస్సులను తనిఖీలు చేశారు.పట్టణం లోని వివిధ కళాశాలలు, పాఠశా లలకు చెందిన బస్‌లకు సంబంధించి ఆర్.సి,పర్మిట్,ఫిట్నెస్,మరియు పొల్యూ షన్, అనుమతులు, డ్యాక్యుమెంట్స్ ఉన్నాయా లేదా అనే కోణంలో తనిఖీలు చేశారు.అలాగే డ్రైవర్స్‌కు బ్రీత్ అనాలా యర్స్ ద్వారా తనిఖీలు కూడా చేశారు. జిల్లా ఎస్పి, నారాయణ రెడ్డి,తాండూరు డిఎస్పి బాల కృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు తాండూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్.ఎహె.ఓ ) జీ.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రజల సౌకర్యార్థం తరచుగా టౌన్ పోలీస్‌లు ఏదో ఒక్క కార్యక్రమాన్ని చేపడు తూ శబాష్ అనిపించుకుం టున్నారు. పాఠశాల లు,కళాశాలలు ప్రారంభం కావడంతో పోలీస్‌లు తనిఖీలు చేపట్టడం, యాజ మాన్యాలు కూడా మంచి



బస్‌లను తనిఖీలు చేస్తున్న పోలీస్‌లు.

బస్‌లు నాడపడానికి మొగ్గుచుపను న్నారు.ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పావు అని సీఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు పోలీస్ లకు కూడా సహకరించాలి అని ఆయన కోరారు.

# నేడు నాగారంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శిబిరం

- ఉదయం 6 నుంచి 7:30 వరకు స్టార్ ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం - యువత పాల్గొనాలి : చంద్రా రెడ్డి



**కీసర, మేజర్ న్యూస్ (జూన్ 20):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కుని నేడు (శనివారం) నాగారంలో ప్రత్యేక యోగా శిబిరం నిర్వహించనున్నారు. నాగారం శివాల యం పక్కన ఉన్న స్టార్ ఫంక్షన్ హాల్‌లో ఈ శిబి రం ఉదయం 6:00 గంటల నుంచి 7:30 గంట ల వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలి పారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ నేత, నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. "ప్రతి యువకుడు యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలి. శారీరకంగా, మానసికంగా ఆరోగ్య ంగా ఉండేందుకు యోగా ఎంతో అవసరం" అని ఆయన తెలిపారు. ప్రధానమ ంత్రి నరేంద్ర మోదీ గత పదేళ్లుగా యోగాను ప్రోత్సహిస్తూ భారత సంప్రదా



అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సిద్ధంగా నాగారం స్టార్ ఫంక్షన్ హాల్

యాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని కొనియాడారు.

2014లో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినంగా ఐక్యరాజ్యసమితి గుర్తించడం లాంటి ఘట్టాలు భారత యోగా సంప్రదాయానికి లభించిన గౌరవాన్ని వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. "భారతదేశం నుంచి ప్రారం భమైన యోగా ఉద్యమం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేస్తోంది. యువతతో పాటు మహిళలు, వృద్ధులు, కాలనీల ప్రతినిధులు, భాజ పా కార్యకర్తలు పాల్గొని ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలి" అని చంద్రా రెడ్డి పిలుపునిచ్చారు.

# ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి వరం లాంటిది: ఎమ్మెల్యే మల్లారెడ్డి

## బోయిన్‌పల్లిలో బాధితుడికి రూ.31,500 చెక్కు అందజేత

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్,20):** ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నిజమైన వరం లాంటిదని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి అన్నారు. శుక్రవారం బోయిన్‌పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, అలియాబాద్ పురపాలక సంఘానికి చెందిన మజీద్‌పూర్ గ్రామ నివాసితుడు అబ్బగౌని ఆనంద్‌కు సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.31,500 చెక్కును ఆయన స్వహస్తాలతో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ –"ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రతి అర్హుడు దృష్టి పెట్టాలి. ఈ పథకాలను అందరికీ చేరేలా కింది స్థాయి నేతలు చొరవ చూపాలి," అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు సరసం మోహన్ రెడ్డి, బద్దం జగన్ మోహన్ రెడ్డి, వంగా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సిఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్లు రికవరీ...

- పరిగి ఎస్సై సంతోష్ కుమార్...
- బాధితులకు సెల్ ఫోన్లు అందజేత....



సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు రికవరి చేసి సెల్ ఫోన్లు అందజేస్తున్న పరిగి ఎస్సై సంతోష్ కుమార్.

పరిగి. మేజర్ న్యూస్ (జూన్ 20). సిఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు పరిగి ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు శు క్రవారం పరిగి పోలీస్ స్టేషన్ లో సెల్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పరిగిలో తమ సెల్ఫోన్లను పోగొట్టుకున్న నలుగురు బాధితులకు సిఐఆర్ ఫోటోలు ద్వారా సెల్ ఫోన్లు రికవరీ చేసి అప్పజెప్పడం జరిగిందన్నారు. వారిలో 1)పరిగి మండలం మాదారం గ్రామానికి చెందిన నర్సింహులు, 2) పరిగి పట్టణానికి చెందిన హమీద్, 3) పరిగి పట్టణానికి చెందిన రమేష్ , 4) పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామానికి చెందిన మహిపాల్ నలుగురు వ్యక్తులు పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ సెల్ ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా వారి ఫిర్యాదులను స్వీకరించి సిఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ నెలలో మొత్తం 15 సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న బాధితులకు సెల్ ఫోన్లు అందజేత: యాలాల ఎస్ఐ గిరి




యాలాల మేజర్ న్యూస్ :(జూన్ 20)సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను ఫిర్యాదుదారులకు అందజేత దేవనూర్ గ్రామకి చెందిన మిట్లి కృష్ణ, మెట్లకుంట గ్రామానికి చెందిన బలరాజ్,హాజీపూర్ గ్రామానికి చెందిన ఎండీ ఇస్మాయిల్ తన బైక్ పై వెళు తున్నప్పుడు పడిపోయిన తన సెల్ ఫోన్ విషయమై యాలాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు,యాలాల్ పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు సెల్ ఫోనలను గుర్తించి అందజేసినట్లు ఎస్ఐ గిరి తెలిపారు

# శ్రీ తులజా భవాని మందిరం అభివృద్ధి కోసం నిధులు అందిస్తా...

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



**తాండూరు మేజర్ న్యూస్ :(జూన్ 20)** తాండూరు పట్టణంలోని శ్రీ తులజా భవాని మందిరం అభివృద్ధి కోసం తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ, నిధులు మంజూరు చేస్తా అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు కు చెందిన రాజ్ పూత్ సంఘం ప్రతినిధులు శుక్రవారం నాడు హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే బుయ్యాని నివాసంలో కలిసి మందిరం అభివృద్ధికి నిధులు ఇవ్వాలి అని కోరారు. ఇందుకు గాను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, కమ్యూని టీ హాల్ నిర్మాణం, తదితర అభివృద్ధి కోసం ఇరవై ఐదు లక్షలరూపాయలు అందిస్తా అని చెప్పారు అని ప్రతినిధులు పేర్కొన్నారు ఇందుకు గాను ఎమ్మె ల్యే మనోహర్ రెడ్డికి ధన్యవాదములు చెప్పారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అజయ్ ప్రసాద్, ప్రతినిధులు ఉమేష్ సింగ్ ఠాగూర్, శివానంద్ సింగ్, ఠాగూర్ మహేష్ సింగ్, ఠాగూర్ మహేష్ సింగ్, ఠాగూర్ దీపక్ సింగ్, తదితరులు ఉన్నారు.